## ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి మాతృమూర్తి



ఓటు హక్కు వినియోగించుకుంటున్న యశోదాదేవి

నారాయణపేట, నవంబర్ 25 : నారాయణపేట నియోజకవర్గం కోయిల్‌కొండ మండలంలోని శేరివెంకటాపూర్ గ్రామంలో శనివారం ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మాతృమూర్తి యశోదాదేవి హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈసారి శాసనసభ ఎన్నికల్లో 80 ఏండ్లు నిండిన వృద్ధులు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పించారు. ఎమ్మెల్యే సోదరుడు, బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి సాయంతో యశోదాదేవి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## బడుగుల సంక్షేమమే ధ్యేయం

- పేట ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

మరికల్, నవంబర్ 25: బడుగుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తీలేరు గ్రామంలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మట్లాడుతూ గతంలో తీలేరు గ్రామంలో ఎమ్మెల్యే ఉన్న గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కుడా లేకపోయిందని ఎస్.ఆర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత తీలేరు గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించారన్నారు. తీలేరు గ్రామాన్ని అభివృది చేసిన ఘనత ఎస్.ఆర్ రెడ్డిదేనన్నారు. గ్రామంలో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు ఎస్.ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యాక్రమంలో నారాయణ పేట జడ్పీ వైస చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి, ఎంపీపీ శ్రీకళరెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మి దేవమ్మ,మాజీ ఎంపీటీసీలు తిరుపతమ్మ, వెంకటేశ్‌గుప్త, మాజీ సర్పంచ్ సవరన్న, నాయకులు అశోక్‌కుమార్, మల్లేశ్, నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట మునుగుడే..

- మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్



ప్రచారంలో మాట్లాడుతున్న ఎర్రశేఖర్

కోయిలకొండ నవంబర్ 25: కాంగ్రెస్‌కు నమ్మి ఓటు వేస్తే కర్ణాటక రైతుల గతి పడుతుందని మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని కొతలాబాద్, సురారం, మనికొండ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధి ని చూసి కారుగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని అభంగపట్నం లో కాంగ్రెస్ కు చెందిన మాజి ఎంపిటీసీ కృష్ణయ్య ఎర్రశేఖర్ సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పేట సమ న్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి నాయకులు రవి,భీంరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి,బచ్చిరెడ్డి,సతీష్,మాదవరెడ్డి,రాజిరెడ్డి,మాదవులు,పెంటప్ప పాల్గొన్నారు.

# అందరి చూపు బీఆర్‌ఎస్ వైపు

- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- గులాబీ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు కార్యకర్తలు



బీఆర్‌ఎస్‌లో చేరిన మేకహనుమాన్ తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 25: బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నారాయణపేట మండలం మేకహనుమాన్ తండాకు చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు, దామరగిద్ద మండలం మద్దెల్‌బీడ్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. అధికారమే ధ్యేయంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత హామీలు నమ్మరాదన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మరికల్‌లో..

మరికల్ , నవంబర్ 25: మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్డు షోలో మండలంలోని పెద్ద చింతకుంట గ్రామానికి బీజేపీ నాయకులు అశోక్ యాదవ్, సురేశ్, శ్రీకాంత్ లతో పాటు 20 మంది ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సమక్షంలో తీలేరు సింగల్విండో చైర్మన్ రాజేందర్ గౌడ్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అలాగే మరికల్ కు చెందిన మైనార్టీ యువకులు 20 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరారు. ఈసందర్భాంగా ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన యువకులు ఎన్నికల్లో సైనికుల్లా పని చేసి బీఆర్‌ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు మల్లేశ్, అశోక్‌రెడ్డి, బాలచంద్రి, తిమ్మన్న, సత్యశీలరెడ్డి పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

ధన్వాడ, నవంబర్ 25: నారాయణ పేట నియోజకవర్గం అభివృద్ధి కోసం మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఎస్.రాజేందర్ రెడ్డిని గెలిపించాలని నారాయణ పేట నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి,టీఎస్‌టీపీసీ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప కోరారు. శనివారం మండలంలోని ఎంనోనిపల్లీ గ్రామంలో కుర్వ సంఘం నాయకుల సమావేశంలో అయాన పాల్గొని మట్లాడారు. కుల వృత్తులకు చేయుతనిచ్చిన బీఆర్‌ఎస కు కుర్వ సంఘం మద్దతు ప్రకటించడం జరిగిందని అయాన తెలిపారు. నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, మరింత అభివృద్ధికై ఎస్.ఆర్ రెడ్డికి పట్టం కట్టాలని కోరారు.అలాగే మండలంలోని మదిపల్లీ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈకార్యాక్రమంలో ఎంనోనిపల్లీ సర్పంచ్ భారతీ,మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాసులు, నాయకులు హన్మంతు, మల్లప్ప, రాములు, సిద్దప్ప, యాదయ్య, మల్లేశ్, తిమ్మన్న, ఎల్లేశ్, మందిపల్లీ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఎంపీటీసీ ప్రేమిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మర ప్రచారం

నారాయణపేట టౌన్, నవంబర్ 25: పట్టణంలోని 2, 5, 7, 8, 9, 11, 12, 13, 15, 18 తదితర వార్డుల్లో శనివారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

**Form C-1**

**(For Candidate publishing in Newspapers, TV.)**

Declaration about criminal cases.
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil ) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate :**S. Rajender Reddy S/o Late S. Rajeshwar Reddy, R/o H.No.2-47, Sheri Venkatapur Village, Koilkonda Mandal, Mahabubnagar District.**

Name of political party : **BHARAT RASTRA SAMITHI (BRS)**
(Independent candidates should write " Independent" here)

Name of election : **LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **73 - NARAYANPET**

I **S. Rajender Reddy** (name of candidate), a candidate for the above mentioned, declare for public information the following details about my criminal antecedents:

| Sl No. | Pending criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description of offence (s) & punishment imposed |
| 1) | Additional Senior Civil Judge & JMFC court, Raichur. It is Transferred to Hon'ble (CCH 82) LXXXI Addl. City Civil & Session Judge Bangalore, Karnataka | C.C. No. 1664/ 2023 Pending | Section 276C(1) and Section 277 of income Tax Act 1961 | No Case is Convicted | Not Applicable |
| 2) | Addl . Judicial First Class Magistrate Narayanpet District | FIR No. 318/23 at Narayanpet Police Station, Narayan pet Pending | Sections 171-E, 171/F 171/H of IPC and Section 123 of the Representation of the people Act 1951 | No Case is Convicted | Not Applicable |

In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note:- (i)** Details should be given separately for each case in separate rows.
(ii) The matter in newspapers should be in font size of at least 12.

*Sd/-* **S. RAJENDER REDDY** M.L.A. (73- NARAYANPET CONSTITUENCY)